# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper
# టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

సంపుటి: 3 సంచిక: 53 | www.todaytelangananews.com | తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శనివారం, నవంబర్ 15 2025 | పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


**పంచాంగం - 15 నవంబర్ 2025 - శనివారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
కార్తీక మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:24
సూర్యాస్తమయం - సా. 5:36
తిథి - ఏకాదశి రా. 2:380 వరకు
తరువాత ద్వాదశి
సంస్కృత వారం - స్థిర వాసరః
నక్షత్రం - ఉత్తర ఫల్గుని(ఉత్తర) రా. 11:31 వరకు
తరువాత హస్త
యోగం - 30:350 వరకు
కరణం - బవ మ. 1:42 వరకు, బవ మ. 1:42 వరకు
వర్జ్యం - తె. 5:12 నుండి ఉ. 6:57 వరకు
దుర్ముహూర్తం - ఉ. 7:54 నుండి ఉ. 8:39 వరకు
రాహుకాలం - ఉ. 9:12 నుండి ఉ. 10:36 వరకు
యమగండం - మ. 1:24 నుండి మ. 2:48 వరకు
గుళికాకాలం - ఉ. 6:24 నుండి ఉ. 7:48 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:48 నుండి తె. 5:36 వరకు
అమృత ఘడియలు - మ. 3:40 నుండి సా. 5:25 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:38 నుండి మ. 12:23 వరకు

## జూబ్లీహిల్స్‌లో
# ప్రజలు విలక్షణమైన తీర్పు

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా...
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధాన మని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. మిగతా2లో...



- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



## బీహార్‌లో ఎన్‌డిఎ
# సునామీ

**202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి**

**పాట్నా,నవంబర్ 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని మిగతా2లో...

## అభివృద్ధి, సంక్షేమంలో
# బాబు రోల్ మోడల్


- హైదరాబాద్‌ను గ్లోబన్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు
- మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు
- విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విశాఖపట్టణం, నవంబర్ 14:** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. మిగతా2లో...

## గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా
# విశాఖపట్నం

- 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం
- విజనరీ సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం
- ఎపి గురించే కాకుండా దేశం గురించి ఆలోచించే నేత చంద్రబాబు
- సిఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్


2లో

## ఏపీకి గ్రోత్ కారిడార్‌గా
# విశాఖపట్నం అభివృద్ధి

- అమరావతిని, విశాఖను పరగులు పెట్టిస్తున్న చంద్రబాబు
- ఏపీకి వచ్చే పెట్టుబడులకు త్వరితంగా అనుమతులు
- సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్




**విశాఖపట్టణం, నవంబర్ 14:** దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం తయారవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మిగతా2లో...



# వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం
## - జూబ్లీహిల్స్ విజయంపై పిసిసి చీఫ్

**నిజామాబాద్, నవంబర్ 14:** వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడంతో నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మిగతా2లో...

## ఎంఐఎం మద్దతుతోనే జూబ్లీహిల్స్‌లో
# కాంగ్రెస్ విజయం
## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్ 14:** ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మిగతా2లో...


2లో

## జూబ్లీహిల్స్‌లో
# బిఆర్ఎస్ ఓటమి
## - కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్

## రాజకీయాల్లో గెలుపోటములు
# సహజం

- ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు
- ప్రతిపక్ష పార్టీగా కొట్ ఆడుతూనే ఉంటాం
- జూబ్లీహిల్స్ ఓటమిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**హైదరాబాద్, నవంబర్ 14:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో
# ఉప ఎన్నిక

- అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది
- ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ



**హైదరాబాద్, నవంబర్ 14:**

జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను మిగతా2లో...

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# బీహార్‌లో ఎన్‌డిఏ సునామీ

(మొదటి పేజీ తరువాయి)

నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగర్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఏన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం

**విశాఖపట్టణం, నవంబర్ 14:** గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని గోయల్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా మని పీయూష్ గోయల్ వెల్లడించారు. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుదైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని పీయూష్ గోయల్ వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినందనీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్‌ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్దాలను బీఆర్‌ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్‌ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండింటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు.

## జూబ్లీహిల్స్‌లో
# బిఆర్ఎస్ ఓటమి
### - కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్

**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత (ఐజీలతిబిరజీ) ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఆసక్తికరంగా మారింది. ' కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ఆమె ట్వీట్ చేశారు. ఇవాళ వెలువడిన జూబ్లీహిల్స్ ఫలితాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

# అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

# ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. అమరావతి నిర్మాణం, విశాఖ అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని ఉద్ఘాటించారు. ఏపీకి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో, కేంద్రంలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్లు ఉన్నాయని నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెడితే వాటిని ప్రభుత్వ పెట్టుబడులుగా భావించి వారందరికీ అండగా నిలుస్తున్నామని మాటిచ్చారు. 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడానికి కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ సహకరిస్తున్నారని మంత్రి నారా లోకేష్, పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారతదేశం, ఆంధ్ ప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏడు ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. కొత్తగా మరో ఏడు ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని వివరించారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్‌ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్ల ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు. జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది.

# వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేరుస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ పాలనకు నిదర్శమని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల విజయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తోందన్నారు. వచ్చే 8 ఏండ్లు తెలంగాణలో మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం అవ్వడం బాధాకరమన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం మంచి పరిణామం కాదని అన్నారు. యువత ఓటు హక్కును వినిగించుకోలేదన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్‌ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం బీజేపీ పని చేసిందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు ఒక్కటైనా.. కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం కాంగ్రెస్ కార్యకర్తలకు అంకితం ఇస్తామని ప్రకటించారు.

# ఎంఐఎం మద్దతుతోనే జూబ్లీహిల్స్‌లో

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్య్రం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం

TO-DAY TELANGANA Telugu News Paper
తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# గట్టిగా సమాధానం ఇచ్చిన జూబ్లీహిల్స్ ప్రజలు



**హైదరాబాద్, నవంబర్ 14:** నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బడ్జెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు.ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్షపూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరినీ కలుపుకుని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. తప్పుడు మాటలని నవీన్ యాదవ్ వ్యాఖ్యాని ంచారు.మరోవైపు.. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగ ంటి సునీత మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ దౌర్జన్యాలు, రిగ్గింగ్ వల్లే ఆ పార్టీ అభ్యర్థికి ఈ విజయం సొంతమైందంటూ విమర్శి ంచారు. నేపథ్యంలో నవీన్ యాదవ్ పై విధంగా స్పందించారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ నేతలు నిబంధనలని తుంగలో తొక్కారు: కేటీఆర్



**హైదరాబాద్, నవంబరు14 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల ()పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నిక తీర్పును తాము స్వాగతిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమకు ఓటేసిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత చివరి వరకు పోరాటం చేశారని ప్రశంసించారు. (శుక్రవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు మాజీమంత్రి కేటీఆర్.రాజకీయాలకు కొత్త అయినా సునీత గట్టిగా నిలబడ్డారని కొనియాడారు. బీఆర్ఎస్ గెలుస్తుందని పలు సర్వేలు చెప్పాయని గుర్తుచేశారు. ఆఖరి మూడు రోజులు ఏం జరిగిందో అందరికీ తెలుసునని విమర్శించారు. కాంగ్రెస్‌కి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని ఈ ఉపఎన్నిక ద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఈ ఉపఎన్నిక తమకు కొత్త ఉత్సాహం, బలం ఇచ్చిందని నొక్కిచెప్పారు. తాము ఉప ఎన్నికలో ఆశించింది దక్కలేదని.. అలాగని నిరుత్సాహం లేదని తెలిపారు మాజీమంత్రి కేటీఆర్.ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్‌కు తాము గట్టి పోటీ ఇచ్చామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్‌కి 38 శాతం పైగా ఓటింగ్ వచ్చిందని వివరించారు. డిపాజిట్ కోల్పోయిన పార్టీ కూడా ఉంది కదా..? అని ఎద్దేవా చేశారు. దొంగ ఓట్లు వేస్తున్నారని ఎన్నికల కమిషన్‌కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపఎన్నికలో కాంగ్రెస్ నేతలు నిబంధనలని తుంగలో తొక్కారని మాజీమంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటమితో కుంగిపోం.'బైపోల్స్ ఓటమితో కుంగిపోయేది లేదు. ప్రతిపక్షపాత్ర పోషిస్తున్నందున ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం. గులాబీ పార్టీ కేడర్‌కు ధన్యవాదాలు. మా అభ్యర్థి మాగంటి సునీత ధైర్యంగా కొట్లాడారు. బైపోల్స్‌లో నిజాయతీగా గెలవటానికే కొట్లాడాం. ఉప ఎన్నిక ఉత్సాహాన్ని ఇచ్చింది. 2014 నుంచి 2023 వరకు జరిగిన ఏడు ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలవలేదు. కానీ 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు అసభ్యంగా మాట్లాడినా సంయమనం పాటించాం. అన్ని రకాల అక్రమాలకు అధికార కాంగ్రెస్ పాల్పడింది. ఉప ఎన్నికల నేపథ్యంలో ఆర్ఎస్ బ్రదర్స్ మిత్రమండలి వర్కౌట్ అయింది. కాంగ్రెస్, బీజేపీలు ఎలా సహకరించుకున్నాయో చూశాం. గులాబీ కేడర్ నిరాశ పడాల్సిన అవసరం లేదు. గోడకు కొట్టిన బంతి మాదిరిగా వెనక్కి వస్తాం. కాంగ్రెస్ బిహార్‌లో ఉనికి కోల్పోయింది' అని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్హరీ శ్రావుకి ప్రత్యేక ధన్యవాదాలు..'తండ్రిని కోల్పోయి కూడా ఇంటి నుంచి పనిచేసిన మాజీ మంత్రి హరీశ్‌రావుకి ప్రత్యేక ధన్యవాదాలు. మా ఎమ్మెల్సీ రవీందర్‌రావు సొంత అన్న చనిపోయినా బైపోల్స్ కోసం గట్టిగా పనిచేశారు. బైపోల్స్‌లో ఓటమిని సమీక్షించుకుంటాం. లిస్ట్‌లో ఉండి .. స్థానికంగా లేని ఓటర్లే జూబ్లీహిల్స్‌లో ఎక్కువగా ఉన్నారు. దొంగ ఓట్లను కట్టడి చేయటానికి ఎలక్షన్ కమిషన్ ఏమీ చేయలేకపోయింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకుంటుందో లేదో చూడాలి. శని, ఆదివారాల్లో హైడ్రా పేదల ఇళ్లు కూలగొట్టడం ఆపాలి. పార్టీ ఫిరాయించిన బెంగాల్ ఎమ్మెల్యే ముకుల్ రాయ్‌ను హైకోర్టు డిస్ క్వాలిఫై చేసింది. తెలంగాణలో కూడా ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. ఉప ఎన్నికలను ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ రెడీగా ఉంది. ఒక ఉప ఎన్నికకే వెంకటగిరి గల్లీల్లో తిరిగిన ముఖ్యమంత్రి.. పది ఉప ఎన్నికలు వస్తే ఎక్కడ తిరుగుతారో చూద్దాం' అని మాజీ మంత్రి కేటీఆర్ సెటైర్లు గుప్పించారు.

# రిగ్గింగ్ చేసి గెలిచిన కాంగ్రెస్: మాగంటి సునీత




**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంత యింది.ఈ ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివా ర్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయ ాం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే.

# అవే కాంగ్రెస్‌ను గెలిపించాయ్ జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క



**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇక జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించలేదని అన్నారు. మంత్రివర్గం, కార్యకర్తలు ప్రజలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కా లోకల్ బీసీ బిడ్డ అని.. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌ను రగిలించినా కూడా ప్రజలు విశ్వసించలేదని తెలిపారు.మాగంటి గోపీనాథ్ సతీమణి, పిల్లలను ముందు పెట్టినా కూడా ప్రజలు విశ్వసించలేదన్నారు. గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తాము ఎవరిని బుల్డోజ్ చేయలేదని స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవీన్ యాదవ్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు.హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. డ్రగ్స్ క్లబ్స్ పబ్స్‌ను కేటీఆర్ తెచ్చారని ఆరోపించారు. వాటికి ముగింపు పలకాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపించాయని అన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితమన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.

# జూబ్లీహిల్స్ గెలుపుతో జోష్ స్పీడ్ పెంచనున్న సీఎం




**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివ్యూహం ఫలించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దిశగా ముందుకు దూసుకెళ్నా్నరు. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి చివరి వారం వరకు కాంగ్రెస్ నేతల్లో కాన్ఫిడెన్స్ కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ చివరి వారంలో ఏం చేయాలో దిశానిర్దేశం చేయడంతో పాటు.. స్వయంగా ప్రచారం చేయడం హస్తం నేతల్లో జోష్‌ను నింపింది. పోల్ మేనేజ్మెంట్‌పై బూత్ ఏజెంట్లకు, బూత్ ఇంచార్జీలకు సీఎం సందేశం ఇచ్చారు. మొత్తానికి తనపై ఇన్ని రోజులుగా వస్తున్న విమర్శలకు రేవంత్ గెలుపుతో సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ముఖ్యమంత్రి మరింత స్ట్రాంగ్‌గా నిలవనున్నారు. ఇకపై సీఎం రేవంత్ గేరు మార్చి స్పీడ్ పెంచనున్నారు.మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మొదట పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కనపబరచగా.. ఆ తరువాత ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీతో దూసుకెళ్తున్నారు. రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ లీడ్ పెరుగుతూ వస్తోంది. మొదటి రౌండ్ – 47, రెండవ రౌండ్‌లో 2995, మూడవ రౌండ్‌లో 2843, నాల్గవ రౌండ్‌లో 3547 ఓట్లు ఇలా ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. చివరకు ఏడో రౌండ్ ముగిసిన తర్వాత 19 వేలకు ఓట్లకు పైగా స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది.ఇక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ నుంచి ఉప ఎన్నికల ఫలితాలను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు సమీక్షిస్తున్నారు. ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ వస్తుండడంతో మంత్రులు , ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రాజ్యాంగ భద్రత కల్పించాకే 'స్థానికం' నిర్వహించాలి



**హైదరాబాద్:** బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్టీల పరంగా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు అవసరం లేదని చట్టబద్ధంగానే అమలు చేయాలని ఆయన కోరారు. రిజర్వేషన్లను అడ్డుకుంటే బీసీ వ్యతిరేకులకు తగిన గుణ పాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పుర అరుణా స్టూడియో నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. బీసీ సంఘాల నేతలు సి.రాజేందర్, టి.రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, శివయాదవ్, వంశీకృష్ణ, బానాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.16న న్యాయసాధన దీక్ష42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 16న ఇందిరాపార్కు వద్ద న్యాయసాధన దీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం కాచిగూడలో 14 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 20న జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు అన్ని పట్టణాలలో నిరాహార దీక్షలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అలాగే, జనవరిలో పరేడ్‌గ్రౌండ్‌లో 5లక్షల మందితో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అంజి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఏదేమైనా ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం





**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అవిశ్రాం తంగా కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ, ప్రజలందరికీ బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపా రు.అధికార కాంగ్రెస్ పార్టీ అఘాయి త్యాలు చేసినా, ఎన్ని అవకతవకలకు పాల్పడినా, ఎన్ని ఘోరాలకు తెగించి నా, తప్పుడు కేసులు బనాయించి, రౌడీలతో బెదిరించినా. భయపడకుం డా నిలబడిన ప్రతి కార్యకర్త ఈ ఎన్నికల్లో నైతికంగా విజేతే అని ఆయన పేర్కొన్నారు. 20 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, కాంగ్రెస్ నాయకుల ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేసినా, దొంగ ఓటర్లను దొరకపట్టి అప్పజెప్పినా.. ఎన్నికల కమీషన్, పోలీసు యంత్రా ంగం ఎలా పనిచేసిందో కళ్లారా చూశాం అని తెలిపారు. ఏదేమైనా ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్‌కు అభినందనలు. జై తెలంగాణ అని ఆర్ఎస్పీ నినదించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఓటమి



**హైదరాబాద్, నవంబర్ 14:**తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తూ, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన వెంటనే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎ స్ అధినేత కేసీఆర్ కుమార్తె కవిత ఎక్స్ ( ట్విట్టర్) వేదికగా చేసిన ఒకే ఒక్క పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఉప ఎన్నిక ఫలితం అధికారిక ంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చిన వెంటనే.. ఆమె 'కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ట్వీట్ చేశారు.ఈ ట్వీట్ సాధారణ స్పందన కాదని.. బీఆర్ఎస్ పార్టీ అంతర్గత రాజకీయాలపై కవిత చేసిన సంచలన వ్యాఖ్యగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత చేసిన పోస్ట్, బీఆర్ఎస్ పార్టీలోని ఒక వర్గానికి, ముఖ్యంగా పార్టీలో తమకు తగిన గౌరవం దక్కలేదని భావిస్తున్న కవిత వర్గానికి మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలకు అద్దం పడుతున్నట్లు తెలుస్తోంది.కవిత 'కర్మ' ప్రస్తావన ద్వారా.. పార్టీలో జరుగుతున్న కొన్ని తప్పుడు నిర్ణయాలు.. అనైతిక రాజకీయాల పర్యవసానమే ఈ ఓటమని సూచించినట్లుగా ఉంది. పార్టీలో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆమె పరోక్షంగా ఈ ట్వీట్ ద్వారా పార్టీ అధిష్టానానికి, కేసీఆర్‌కు సంకేతం పంపినట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కవిత తన రాజకీయ ప్రయాణంలో ఎదుర్కొన్న అంతర్గత ఒడిదుడుకులకు.. ఈ జూబ్లీహిల్స్ ఓటమి ఒక రకంగా తమ ప్రత్యర్థులకు తగిన జవాబు అని ఆమె భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ గెలుపు అధికార పార్టీకి బలాన్ని ఇవ్వగా, బీఆర్ఎస్‌లో మాత్రం ఓటమికి బాధ్యులు ఎవరు అనే చర్చను.. అంతర్గత కలహాలను ఈ 'కర్మ హిట్స్ బ్యాక్' ట్వీట్ మరింత పెంచింది.

# వణికిస్తున్న చలి గ్రేటర్‌లో 14.4 డిగ్రీలు



**హైదరాబాద్:** ఈశాన్యం వైపు నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తక్కువకు పడిపోతున్నాయి. దీంతో గ్రేటర్‌వాసులను చలి గజగజా వణికిస్తోంది. వణికిస్తున్న చలిఈ క్రమంలోనే బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14.4డిగ్రీలు, గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30.2డిగ్రీలు, గాలిలో తేమ 36శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రానున్న మరో రెండు రోజులు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## బిహార్ ప్రజలు మోదీపై మరోసారి విశ్వాసం చూపించారు: పీయూష్ గోయల్



**విశాఖపట్నం ,నవంబరు14 :** బిహార్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై బిహార్ ప్రజలు మరోసారి విశ్వాసం చూపించారని ఉద్ఘాటించారు. మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారనడానికి బిహార్‌లో వస్తున్న ఫలితాలే నిదర్శనమని నొక్కిచెప్పారు. బిహార్ ఎన్నికల ఫలితాలు కూడా వస్తున్నాయని.. ప్రజలు భారీ విజయం అందిచబోతున్నారని జోస్యం చెప్పారు.ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.శుక్రవారం) విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఎన్డీఏ కూటమి 181 సీట్లు సాధించటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిహార్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు పీయూష్ గోయల్.

## టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం



**తిరుమల :** ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలఆలయానికి భక్తులు విరివిగా విరాళాలు సమర్పించుకుంటున్నారు. శుక్రవారం విజయ వాడకు చెందిన మోనిష్ వెంకట సత్య ప్రకాష్ అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం గా అందించారు.ఈ మేరకు దాత తరపున ప్రతినిధి భూషణ్ తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 24 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,129 మంది భక్తులు దర్శించుకోగా 21,026 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా చెల్లించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.13 ఆదాయం వస్తుందని వివరించారు.

## కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేసిన తాడిపత్రి పోలీసులు



**తాడిపత్రి :** తాడిపత్రి కి చెందిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 12వ తేదీ బుధవారం నాడు పోలీసుల సమక్షంలో టీడీపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేతిరెడ్డిపై తాడిపత్రి పోలీసులు కేసు నమోదు చేశారు.ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన వైసీపీ సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆ నిరసన ర్యాలీని పోలీసులు, టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో పోలీసులు తీరును తప్పుబట్టడమే కాకుండా, టీడీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ కౌన్సిలర్ మల్లికార్జున తాడిపత్రి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు 296, 79, 351(2), 351(3) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయడంపై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. తాడిపత్రి పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి దూషించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. నమోదు చేసేందుకు పోలీసులు వెనకడుగు వేశారని విమర్శించారు.

## రెండు వైపులా యుద్ధానికి సిద్ధం




**న్యూఢిల్లీ :** భారత్, అఫ్ఘానిస్థాన్‌తో రెండు వైపులా యుద్ధం చేయడానికి పాకిస్థాన్ సిద్ధమని ఆ దేశ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రకటించారు. న్యూఢిల్లీలోని ఎర్ర కోట సమీపంలో ఇటీవల కారు పేలుడు సంభవించి 13 మంది మరణించడం, పాక్ నుంచి ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న జైషే మొహమ్మద్‌కు సంబంధించిన ఉగ్రవాది ఈ దాడి చేసినట్లు భద్రతా దళాలు వెల్లడించాయి.ఈ నేపథ్యంలో ఆసిఫ్ పై వ్యాఖ్యలు చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ భారత్, అఫ్ఘాన్ సరిహద్దులను ఎదుర్కొనడానికి తాము సిద్ధమని చెప్పారు. భారత్, అఫ్ఘాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే అదే రీతిలో వాటికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ఎన్నికల ఫలితాలపై పవన్ రియాక్షన్



**అమరావతి, నవంబర్ 14:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. మరోవైపు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకున్న ప్రజలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్ల వాహనాన్ని అప్పినపల్లి గ్రామస్తులు వెంబడించి మరీ పట్టుకున్నారు. దీంతో అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యాన్ని పవన్ మెచ్చుకున్నారు. పవన్ స్ఫూర్తితోనే స్మగ్లర్లను పట్టుకున్నామని ప్రజలు చెప్పుకొచ్చారు. ఈ వివరాలను డిప్యూటీ సీఎం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.(శుక్రవారం) ఉదయం తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక టవేరా వాహనం అనుమానాస్పదంగా దూసుకువెళ్లింది. అటవీ అధికారులు ఆ వాహనాన్ని వెంబడించగా వారు బెంగళూరు వైపు వేగంగా వెళ్లిపోయారు. మార్గమధ్యంలో వాహనం నుంచి దూకి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వాహనంలో ఉన్న డ్రైవర్ వేగంగా నడుపుకొంటూ ముందుకు వెళ్లాడు. అయితే అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో చిత్తూరు జిల్లా, అప్పినపల్లి గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించారు.దీంతో డ్రైవర్ కూడా వాహనాన్ని ఒక పక్కన ఆపి పారిపోయాడు. అటవీశాఖ అధికారులు, పోలీసులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 10 ఎర్రచందనం దుంగలు దొరికాయి. ఎర్రచందనం దొంగల ఆటకట్టించే క్రమంలో గ్రామస్తులు చూపిన చొరవ, ధైర్యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. అలాగే అటవీశాఖ అధికారులు, పోలీసులను పవన్ కళ్యాణ్ అభినందించారు.

# ఏపీలో పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్



**విశాఖపట్నం, నవంబర్ 14:** విశాఖ వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుసగా భేటీలు నిర్వహిస్తున్నారు. రిలయెన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావుతో ముఖ్య మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటేడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఏపీపై నమ్మకం ఉంచి... భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.ఒక జీడబ్ల్యు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయెన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన జీపీయూలు, టీపీయూలు, ఏఐ ప్రాసెసర్లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ గిగావాట్ - స్థాయి ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ - డేటా సెంటర్‌ను రిలయెన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది.జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్ రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఏఐ డేటా సెంటర్ కోసం 6 జీడబ్ల్యూపీ సౌర విద్యుత్ ప్రాజెక్టును రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. రిలయెన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలకు అవకాశాలు రానున్నాయి.

# ఇదే సరైన సమయం రండి పెట్టుబడులు పెట్టండి




**విశాఖపట్నం, నవంబర్ 14:** 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు.రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు.ఇ-గవర్నెన్స్, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది



విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. (శుక్రవారం) విశాఖపట్న ంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు.2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు పీయూష్ గోయల్104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుధైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణ ంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నా మని వివరించారు పీయూష్ గోయల్.డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలంఅదరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్త ంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినంద నీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు

# ట్రంప్‌కు క్షమాపణలు చెప్పిన బీబీసీ






**లండన్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్‌కు .. ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ క్షమాపణలు చెప్పింది. ట్రంప్ ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసినట్లు బీబీసీపై ఆరోపణలు ఉన్నాయి. 2021 జనవరి 6వ తేదీన ఆయన చేసిన ప్రసంగాన్ని బీబీసీ ఛానల్‌లో ప్రసారం చేయడం వల్లే క్యాపిటల్ హిల్‌లో అల్లర్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే దీనికి సంబంధించి కొన్ని రోజుల క్రితం బీబీసీలో ఉద్యోగం చేస్తున్న ఇద్దరు ఉన్నత వ్యక్తులు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ ప్రోగ్రామ్‌తో ట్రంప్ పేరుప్రఖ్యాతలకు నష్టం కలిగేలా ప్రవర్తించలేదని బీబీసీ వెల్లడించింది. ట్రంప్ దాఖలు చేసిన బిలియన్ డాలర్ల నష్టపరిహారం కేసును బీబీసీ తోసిపుచ్చింది.ఈ నేపథ్యంలో బీబీసీ చైర్మెన్ సమిర్ షా .. వైట్‌హౌజ్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తనతో పాటు సంస్థ క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తాము ప్రసారం చేసిన ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని మళ్లీ ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీబీసీ వెల్లడించింది. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరిస్తున్నామని బీబీసీ చెప్పింది.క్షమాపణలు చెప్పాలని ట్రంప్ లాయర్ ఇటీవల బీబీసీకి లేఖ రాశారు. లేదంటే బిలియన్ డాలర్ల నష్టపరిహారం కేసు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. దీంతో బీబీసీ సంస్థ వెనక్కి తగ్గింది. పనోరమా కరెంట్ అఫైర్స్ సిరీస్‌లో బీబీసీ ట్రంప్ ప్రసంగాన్ని ప్రసారం చేసిన విషయం తెలిసిందే..

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మహాకూటమి ఘోర ఓటమి- పరాజయానికి అసలు కారణాలు

**బిహార్ :** బిహార్ ఎన్నికల్లో మహాకూటమి కనీవినీ ఎరుగని రీతిలో పరాయజం పాలైంది. ఎగ్జిట్ పోల్స్ కూడా అంచనా వేయలేనంతగా చావుదెబ్బ తిన్నది. దీంతో 20 ఏళ్ల నీతీశ్ పాలనకు చరమగీతం పాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకున్న మహాకూటమి ఆశలు పట్నా వేదికగా కూలిపోయాయి. గతంలో ఎన్నడూ లేనంతగా పరాభవాన్ని కూటమి పార్టీలు మూటగట్టుకున్నాయి. అయితే ఇంత ఘోర ఓటమికి కారణాలు లేకపోలేదు. కర్ణుడి చావుకు వంద కారణాలనున్నట్లు బిహార్?లో మహాగర్ బంధన్ ఘోర పరాభవానికి కూడా అనేక కారణాలు కనిపిస్తున్నాయి. 20 ఏళ్లకుపైగా అధికారానికి దూరంగా ఉన్న ఆ కూటమి, ఈ సారి ప్రభుత్వ వ్యతిరేకతను తమ వైపు తిప్పుకోవడంలో పూర్తిగా విఫలమైంది. అంతర్గత విభేదాలు, వ్యూహాత్మక లోపాలు, ఓట్ల చీలిక సహా పలు అంశాలు కలిసి మహాగర్‌బంధన్ గెలుపు అవకాశాలను గాలిలో కలిపేశాయి. మరి ఓటమి వెనుకున్న కీలక కారణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.కూటమిలో ఐక్యతలేమి మహాగర్‌బంధన్ లోపల మొదటి నుంచే లుకలుకలు స్పష్టంగా కనిపించాయి. సీట్ల పంపకంపై భారీ వివాదం నెలకొంది. చివరకు ఆర్జేడీ 143, కాంగ్రెస్ 61, లెఫ్ట్ పాప్టీలు, చిన్న పార్టీలకు మిగతా స్థానాలు ఇచ్చినా, అసంతృప్తి తగ్గలేదు. అంతే కాదు 12 నియోజకవర్గాల్లో కూటమి పార్టీలే పరస్పరం పోటీ పడ్డాయి. ఇది ప్రత్యక్షంగా ఓట్లను చీల్చి నష్టం మిగిల్చింది. ఎన్నికల ముందు నుంచే గొడవలు, అనుమానాలు ఉన్న కూటమిపై ప్రజలు పూర్తి నమ్మకం పెట్టుకోలేదు.ఎన్డీఏలో పక్కా వ్యూహం %-% మహాగర్‌బంధన్‌లో గందరగోళంఎన్డీఏ మొదటి



రోజునుంచే స్పష్టమైన వ్యూహంతో ముందుకెళ్లింది. మోదీ-నీతీశ్ కలయిక అభివృద్ధిం శాంతి అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. లాలూ పాలనలో జరిగిన జంగిల్ రాజ్?ను గుర్తుచేస్తూ ప్రస్తుతం ఉన్న శాంతి, చట్టవ్యవస్థ, అభివృద్ధి వీటిని తమ విజయాలుగా ప్రజలకు చూపించింది. రాజకీయ సందేశం సూటిగా, సమగ్రంగా ఉన్న ఎన్డీఏ ప్రచారంలో పూర్తిస్థాయి ఐక్యతను ప్రదర్శించింది. ఇక మహాగర్‌బంధన్ మాత్రం ఎవరి దారి వారే అన్నట్టు ప్రచారం చేసిన దృశ్యం ఓటర్లలో నమ్మకం తగ్గించింది.డబుల్ ఇంజిన్ సర్కారు ప్రచారం అంతేకాదు బిహార్ అభివృద్ధి చెందాలంటే ఎన్?డీఏ కూటమి అధికారంలో ఉండాలని ప్రజల్లో నమ్మకం ఏర్పరిచింది. డబుల్ ఇంజిన్ సర్కారు ప్రచారం చేసేంది. ఎన్డీఏలో నీతీశ్ కీలకం- రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని నమ్మిన ప్రజలను నమ్మించారు. మోదీ కూడా పలుమార్లు బిహార్?లో పర్యటించారు. కొన్ని వేల కోట్ల అభివృద్ధి పథకాలు చేపట్టారు. ఇవన్నీ మహా గర్?బంధన్?కు ఓటమిలోకి లాగాయి. మహాగర్‌బంధన్ను దెబ్బతీసిన ఓట్ల చీలికప్రశాంత్ కిషోర్ స్థాపిం చిన జన్ సురా జ్, తేజ్ ప్రతాప్ యాదవ్ పార్టీ, స్వతంత్రులు వీరంతా ప్రభుత్వ వ్యతిరేక ఓటును పలు ముక్కలుగా విభజించేశారు. అదే సమయంలో కూటమిలోని స్నేహపూర్వక పోటీ" కూడా అభ్యంతరకరంగా మారింది. ఈ చీలిక మొత్తంకుల సమీకరణలో భారీ తప్పిదంగతంలో జరిగిన ఎన్నికల్లోనూ మహాగర్ బంధన్?కు యాదవులు, ముస్లింలు (ఎంవై) అండగా నిలిచారు. దీంతో 2015, 2020 ఎన్నికల్లో మహాగర్ బంధన్ మెరుగైన ప్రదర్శన చేసి మంచి సీట్లను గెలుచుకుంది. కానీ ఈ 2025 బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నాన్ యాదవ్ ఓటర్లు, ముస్లింలో పేదలైన పస్మాండా వర్గాన్ని ఆకర్షించింది. దీంతో వారు నీతీశ్ సారథ్యంలోని ఎన్డీఏ కూటమికి జై కొట్టారు. దీంతో మహాగర్ బంధన్ కు ఎదురుదెబ్బ తప్పలేదు. గత ఎన్నికల కంటే భారీగా సీట్లను కోల్పోయింది.

# తరన్ తారన్ సీటును నిలబెట్టుకున్న ఆప్



**అమృత్‌సర్:** పంజాబ్ లోని తరన్ తారన్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆప్ ఆద్మీ పార్టీతమ ఆధిపత్యం నిలుపుకొంది. ఆ పార్టీ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు విజేతగా నిలిచారు. ఆప్ ఎమ్మెల్యే డాక్టర్ కశ్మీర్ సింగ్ సోహల్ మరణంతో ఈ సీటుకు ఉపఎన్నిక జరిగింది. నవంబర్ 11న జరిగిన ఎన్నికలో 60.95 శాతం పోలింగ్ నమోదైంది.హర్మీత్ సింగ్ సంధుకు తరన్ తారన్‌లో ప్రత్యర్థుల నుంచి గట్టిపోటీ ఎదురైంది. అయినప్పటికీ ఆయన 68,235 ఓట్లు దక్కించుకుని గెలుపును సొంతం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కరణ్‌బీర్ సింగ్ బుర్జ్ 22,473 ఓట్లు, సాద్ అభ్యర్థి సుఖ్వీందర్ కౌర్ 7,158 ఓట్లు, బీజేపీ అభ్యర్థి హర్జిత్ సింగ్ సంధు 3,042 ఓట్లు సాధించారు.సున్నిత ప్రాంతం కావడంతో సరిహద్దు ప్రాంతాల్లో అదనపు బలగాలను దింపి భారీ భద్రత మధ్య శుక్రవారం ఉదయం కౌంటింగ్ నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం ఏడు టేబుళ్లు ఏర్పాటు చేశారు. మొత్తం 16 రౌండ్ల కౌంటింగ్ అనంతరం ఫలితాలు ప్రకటించారు. ఆప్ విజయంతో పంజాబ్‌లో గత ఏడు ఉప ఎన్నికల్లో ఆప్ 5 గెలుచుకున్నట్టయింది. కీలకమైన సరిహద్దు పాంతాల్లో పట్టుసాధిస్తామని ఆశించిన విపక్షాలకు, ముఖ్యంగా కాంగ్రెస్, సాద్‌కు తాజా ఎన్నికల ఫలితాలు మిగిల్చినట్టు చెబుతున్నారు. పంజాబ్ తదుపరి అసెంబ్లీ ఎన్నికలు 2027లో జరుగనున్నాయి.

# ఒక్క సీటు నుంచి 77శాతం స్ట్రైక్ రేట్‌తో విక్టరీ

**బిహార్ :** బిహార్ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జయకేతనం ఎగురవేసింది. కూటమిలోని బీజేపీ, %జీణఖ% పార్టీలకు ధీటుగా కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలో లోక్‌జనశక్తి పార్టీ-రామ్‌విలాస్ కూడా అదిరే ప్రదర్శన చేసింది. గత ఎన్నికల్లో ఒకే ఒక్క స్థానానికే పరిమితమైన ఆ పార్టీ ఈ ఎన్నికల్లో 75 శాతం స్ట్రైక్ రేటు సాధించి సత్తా చాటింది. ఈ విజయంలో ఆ పార్టీ అధినేత చిరాగ్ కీలక భూమిక పోషించారు. ఒకప్పుడు తండ్రిని, తండ్రి నెలకొల్పిన పార్టీని సైతం కోల్పోయిన చిరాగ్, వరుస ఎన్నికల్లో దుమ్ములేపి తండ్రి వారసత్వాన్ని నిలబెట్టారు.గత అసెంబ్లీ ఎన్నిక ల్లో ఒక్క స్థానానికి పరిమితమైన ఆ పార్టీ, ఈసారి ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించడంలో ప్రధాన పాత్ర పోషించింది. ఈ విజయానికి ముఖ్య కారణం ఆ పార్టీ అధినేత చిరాగ్ పాసవాన్. 2020 ఎన్నికల్లో నీతీశ్ నాయకత్వాన్ని చిరాగ్ వ్యతిరేకించారు. ఎన్డీఏలోని బీజేపీకి మద్దతిస్తూనే 137 సీట్లకు తమ పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టారు. ఆ ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుకు మాత్రమే పార్టీ పరిమితమైంది. నాడు ఆ ఎన్నికల్లో జేడీయూ ఓట్లకు గండి కొట్టడంలో కీలక భూమిక పోషించారన్నది రాజకీయ విశ్లేషకులు అంచనా. 2015లో 71 సీట్లు సాధించిన జేడీయూ ఆ ఎన్నికల్లో కేవలం 43 స్థానాలకే పరిమితమైంది. ఆ తర్వాత బాబాయ్ పశుపతి కుమార్ పరాస్‌తో చిరాగ్‌కు విభేదాలు నెలకొన్నాయి. ఆ పార్టీ ఎంపీలు ప్లేటు ఫిరా



యించడంతో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల సంఘం పార్టీ గుర్తును హెూల్డ్ చేసింది. దీంతో 2021 లో ఎల్జేపీ-రామ్ విలాస్ పేరిట కొత్త పార్టీని నెలకొల్పారు. జనసేన పార్టీ గెలుపుతో పోలికబాబాయ్ పశుపతి నుంచి గట్టి ఎదురుదెబ్బతిన్న చిరాగ్ పాసవాన్, తొందరగానే తనను తాను నిరూపించుకున్నారు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న చిరాగ్, తనను తాను దళిత నాయకుడిగా ప్రచారం చేసుకున్నారు. మళ్లీ ఎన్డీఏతో కలిసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి వంద శాతం స్ట్రైక్‌రేటు నమోదు చేశారు. ఆ పార్టీ పోటీ చేసిన 5 స్థానాల్లోనూ విజయం సాధించి సత్తా చూపింది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తాజాగా బిహార్‌లో ఎన్నికల్లోనూ చిరాగ్ పార్టీ విజయదుంధుభి మోగించింది. ఇప్పుడు ఈ విజయాన్ని జనసేన పార్టీ గెలుపుతో పోలుస్తున్నారు.'2029 ఎన్నికల్లో మోదీని మరోసారి ప్రధానిని చేయడమే లక్ష్యం'దీంతో పాటు 2029 ఎన్నికల్లో మోదీని మరోసారి ప్రధానిని చేయడమే లక్ష్యమంటూ తన విధేయతను చాటుకున్నారు చిరాగ్ పాసవాన్?. ఇటీవలె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ప్రధాని మోదీ అంటే తనకు అమితమైన అభిమానమని చెప్పుకొచ్చారు. "మన ప్రధానమంత్రి ఉన్నంతకాలం నేను ఎక్కడికి వెళ్లాలనుకోవడం లేదని మరోసారి గట్టిగా చెప్పాలని అనుకుంటున్నాను. నా అంకితభావం, అభిమానం అలాగే ఉన్నా యి. ఆయనంటే నాకు అమితమైన అభిమానం. ప్రధాని మోదీపై నా ప్రేమ, నిబద్ధత నిరంతరం ఉంటాయని ఉద్ఘాటిస్తున్నా. అలాగే మోదీ వల్లే నేను ఎన్డీయేలో ఉన్నాను." అని అన్నారు.

# బిహార్‌లో ఎన్డీయే ఆధిక్యంపై తొలిసారి స్పందించిన అఖిలేష్ యాదవ్



**బిహార్ :** బిహార్అసెంబ్లీ 2025 ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే అఖండ విజయం దిశగా పయనిస్తోంది. ప్రస్తుతం డబుల్ సెంచరీ స్థానాల్లో ఎన్డీయే అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. కొన్ని స్థానాల్లో మహాగర్ బంధన్, ఎన్డీయే మధ్య నువ్వానేనా అన్నట్లు పోటీ నడుస్తోంది. ఇక బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే ఆధిక్యంలో ఉండటంపై యూపీ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తొలిసారి స్పందించారు.ఎన్నికల కమీషన్ తీసుకొచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఓటరు బిహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే ఆధిక్యంలో ఉండేందుకు సాయం చేసిందని అఖిలేష్ ఆరోపించారు. అయితే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాలలో ' గేమ్' పనిచేయదని ఆయన అన్నారు. బిహార్‌లో ఆడిన ఆట ఇకపై పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ లేదా ఇతర చోట్ల సాధ్యం కాదని, ఎందుకంటే ఈ ఎన్నికల ఫలితాలతో కుట్ర బహిర్గతమైందని ఆయన ఎక్స్ ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భవిష్యత్ ఎన్నికల్లో వారిని(ఎన్డీయే) ఆట ఆడనివ్వము... మేము అప్రమత్తంగా ఉండి బిజెపి ప్రణాళికలను అడ్డుకుంటామని తెలిపారు. కానీ మోసగాడంటూ అఖిలేష్ యాదవ్( తీవ్ర విమర్శలు చేశారు.

# సంకల్ప్ పత్ర' సక్సెస్- ఎన్డీఏ మేనిఫెస్టోకు బిహారీలు ఫిదా

**బిహార్:** ఎన్డీఏ కూటమి 'సంకల్ప పత్ర' పేరిట మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించారు. ఈ క్రమంలో బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు. మహాగర్?బంధన్ కూడా మ్యానిఫెస్టోలో భారీ హామీలు ఇచ్చినప్పటికీ బిహారీలు ఆ కూటమిని నమ్మలేదు. మరోసారి ఎన్డీఏకే జై కొట్టారు. ఈ క్రమంలో మ్యానిఫెస్టోలో ఎన్డీఏ ఇచ్చిన హామీలేంటి? ఆ కూటమికి కలిసొచ్చిన వాగ్దానాలేంటి? మహాగర్ బంధన్ హామీలను ప్రజలు నమ్మకపోవడానికి కారణాలు? తదితర విషయాలు తెలుసుకుందాం.అక్టోబరు 31న పట్నాలో సంకల్ప పత్ర పేరుతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బిహార్ సీఎం నీతీశ్ కుమార్ ఎన్డీఏ మ్యానిఫెస్టోను రిలీజ్ చేశారు. అందులో యువత, మహిళలు, రైతులను ఆకట్టుకునేలా హామీలు ఇచ్చారు. ఆ వాగ్దానాలే ఎన్డీఏ కూటమిని మరోసారి బిహార్ ఓటర్లకు దగ్గర చేశాయి. అలాగే ఓటర్లు ఎన్డీఏకు జైకొట్టేందుకు కారణమయ్యాయి.యువతకు కోటి ఉద్యోగాలురాష్ట్రంలోని యువతకు కోటి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ఎన్డీఏ తమ మ్యానిఫెస్టోలో తెలిపింది. ఈ హామీ యువ ఓటర్లు, నిరుద్యోగ యువతకు ఆ కూటమికి చేరువ చేయడంలో బాగా సాయపడింది. అలాగే ప్రతి జిల్లాలో మెగా నైపుణ్య కేంద్రాల ఏర్పాటు కూడా అధికార కూటమికి బాగా కలిసొచ్చింది.మహిళల ఓట్లపై గురిఏడాదికి రూ.లక్ష వరకు సంపాదించేలా కోటి మంది మహిళలను 'లఖ్ పతి దీదీ'లుగా



మార్చుతామని ఎన్డీఏ వాగ్దానం చేసింది. ఈ హామీ మహిళా ఓటర్లను ఆకట్టుకుంది. అలాగే మహిళలు వ్యాపారాలు ప్రారంభించేందుకు రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని ఇచ్చిన హామీ కూడా ఎన్డీఏ కూటమికి మహిళా ఓటర్లను చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించింది.ఈబీసీ ఓటర్లకు గాలం ఈబీసీలకు రూ.10 లక్షల వరకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ కూడా ఎన్డీఏకు లాభం చేకూర్చింది. అలాగే రాష్ట్రంలో సామాజిక-ఆర్థిక పరిస్థితులను అంచనా వేసేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసింది. దీంతో ఈబీసీ ఓటర్లకు ఎన్డీఏ తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేసింది.రైతులకు అభయంకర్పూరీ ఠాకూర్ కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.9వేలు పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చింది ఎన్డీఏ సర్కార్. మూడు విడతల్లో ఈ మొత్తం చెల్లిస్తామని పేర్కొంది. ఈ హామీ అన్నదాతలను ఎన్డీఏ కూటమికి దగ్గర చేయడంలో సాయపడింది.అభివృద్ధి హామీలుబిహార్?లో ఏడు ఎక్స్‌ప్రెస్ వేలు, న్యూ పట్నా గ్రీన్ ఫీల్డ్ సిటీ, నాలుగు నగరాల్లో మెట్రో రైలు సేవల ఏర్పాటు చేస్తామని ఎన్డీఏ కూటమి ప్రజలకు హామీ ఇచ్చింది. తమ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే బిహార్ పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేసింది. ఈ హామీలు కూడా ఎన్డీఏ విజయానికి పనికొచ్చాయి.ఉచితాలుఉచిత రేషన్, 125 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, 50 లక్షల పక్కా ఇళ్లు, కేజీ టూ పీజీ ఉచిత విద్య హామీలను కూడా ఎన్డీఏ ఇచ్చింది. ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలు, ఏఐ హబ్?లు, గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి వాగ్దానాలు చేసింది. వీటిని విశ్వసించి బిహారీలు మరోసారి ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో మెగా కూటమి ఏర్పాటు



**చెన్నై:** వచ్చే యేడాది అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మెగా కూటమి ఏర్పాటు చేస్తానని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత ప్రకటించారు. కోయంబేడులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన జిల్లా నేతల సమావేశంలో ఆమె ప్రసంగించారు. అన్ని పార్టీలకంటే ముందుగా తమ పార్టీ ప్రచార కార్యక్రమాలను ప్రారంభించిందని, తన పర్యటనకు లక్షలాదిమంది ప్రజలు హాజరువుతుండటంతో ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామనే నమ్మకం కలుగుతోందన్నారు.రాష్ట్రంలో డీఎంకే, అన్నాడీఎంపార్టీల తర్వాత బలమైన మూడో పార్టీగా డీఎండీకే ఉందని, ఏయే పార్టీలను కలుపుకుని కూటమి ఏర్పాటు చేయాలనే విషయంపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. డిసెంబర్ 28న కెప్టెన్ ద్వితీయ గురుపూజ నిర్వహించనున్నామని తెలిపారు. సమావేశంలో 84మంది జిల్లా శాఖ కార్యదర్శులకుగాను 74 మంది హాజరయ్యారు. డీఎండీకే ప్రిసీడియం చైర్మన్ డాక్టర్ ఇలంగోవన్, కోశాధికారి ఎల్కే సుదీష్, ప్రధాన కార్యాలయం కార్యదర్శి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# బిహార్ విజయం మోదీ పాలనకు నిదర్శనం

**ఢిల్లీ,నవంబరు14 :** బిహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో బీజేపీ, జేడీయూ కలిసి 202 స్థానాల్లో పోటీ చేసిందని వివరించారు. బిహార్ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం దక్కడం కూటమి నేతల పనికి నిదర్శనమని ఉద్ఘాటించారు. బిహార్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందని నొక్కిచెప్పారు.(శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో జీవీఎల్ మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు నిదర్శనంగా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు ప్రజలు ఓటేశారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం నినాదం కాదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే విధంగా బిహార్ ప్రజలు ఓటేశారని చెప్పుకొచ్చారు. బిహార్ ఎన్నికలు కులాల సమీకరణ కాదని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా కులాల సమీకరణ ఉందని వివరించారు.బిహార్ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు పనిచేస్తాయని, ఈ విజయం అభివృద్ధికి దక్కిన పట్టమని ఉద్ఘాటించారు. ఇది అద్భుతమైన విజయమని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రచారం, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని చెప్పుకొచ్చారు జీవీఎల్ నరసింహారావు.2000 సంవత్సరంలో ఆర్‌జేడీకి మెజార్టీ సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో పురుషులు ఆర్‌జేడీకి అధికంగా ఓట్లు వేశారని.. ప్రస్తుతం



జరిగిన ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అధికంగా ఓటు వేశారని తెలిపారు. మహిళా శక్తి అనేది అభివృద్ధికి, మంచి పాలనకు ఓటు వేశారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామా ప్రజల చెవుల్లో పడలేదని విమర్శించారు.ఓట్ల చోరీని ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఒక స్థానిక ఎన్నిక అని చెప్పుకొచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఆ పార్టీకి పరిస్థితులు అనుకూలిస్తాయనేది ఒక ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది.బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టార్గెట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు.కాంగ్రెస్ గెలిచిన రాబోయే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిహార్‌లో కాంగ్రెస్ కిందికి దిగజారిపోయిందని జీవీఎల్ నరసింహారావు విమర్శలు చేశారు.

# అమిత్ షా చెప్పింది నిజమే



**బీహార్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తోంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగర్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఏన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. ఎన్డీటీవీ బీహార్ పవర్ ప్లే సమ్మిట్‌లో అమిత్ షా.. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్తోందిహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు (. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!



బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఏ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్



కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఏ ఛత్రం కింద అయితినే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుమత రాజీకాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాధగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయణ్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఏలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకున్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది.

# బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిశోర్

- **వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం**
- **ఖాతా కూడా తెరవడం కష్టమే**



**పాట్నా,నవంబర్14:** పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్ తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా అనుమానంగానే ఉంది.బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టా÷-గ్గ÷ట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్టు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.

# బీహార్ ఫలితాలు మోడీ పనితీరుకు నిదర్శనం

**కూటమి నేతల సమిష్టి విజయం సాధించాయి**

**బిజెపి మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు**



న్యూఢిల్లీ,నవంబర్14:బిహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో బీజేపీ, జేడీయూ కలిసి 202 స్థానాల్లో పోటీ చేసిందని వివరించారు. బిహార్ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం దక్కడం కూటమి నేతల పనితీరుకు నిదర్శనమని ఉద్ఘాటించారు. బిహార్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందని నొక్కిచెప్పారు. శుక్రవార ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు నిదర్శనంగా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు ప్రజలు ఓటేశారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం నినాదం కాదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే విధంగా బిహార్ ప్రజలు ఓటేశారని చెప్పుకొచ్చారు. బిహార్ ఎన్నికలు కులాల సమీకరణ కాదని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా కులాల సమీకరణ ఉందని వివరించారు.బిహార్ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు పనిచేస్తాయని, ఈ విజయం అభివృద్ధికి దక్కిన పట్టమని ఉద్ఘాటించారు. ఇది అద్భుతమైన విజయమని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రచారం, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని చెప్పుకొచ్చారు జీవీఎల్ నరసింహారావు. 2000 సంవత్సరంలో ఆర్‌జేడీకి మెజార్టీ సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో పురుషులు ఆర్‌జేడీకి అధికంగా ఓట్లు వేశారని.. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అధికంగా ఓటు వేశారని తెలిపారు. మహిళా శక్తి అనేది అభివృద్ధికి, మంచి పాలనకు ఓటు వేశారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామా ప్రజల చెవుల్లో పడలేదని విమర్శించారు. ఓట్ల చోరీని ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఒక స్థానిక ఎన్నిక అని చెప్పుకొచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఆ పార్టీకి పరిస్థితులు అనుకూలిస్తాయనేది ఒక ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలిచిన రాబోయే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

**వరుస పరాజయాలు మూకట్టుకున్న పార్టీ**

**బీహార్‌లో ఓట్ చోరీ పేరుతో నానాయాగీ చేసిన రాహుల్**

**ఫలితాల వెల్లడితో రాహుల్ ..ఎకడ అంటూ నెటిజన్ల ప్రశ్న**

**న్యూఢిల్లీ,నవంబర్14:** బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతు న్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజం గానే ఇది ఓ రకంగా ఓటర్లను అవామనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ఎస్‌ఐఆర్ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆర్జేడీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ప్రతి పక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. అక్కడ ఎన్డీయే కూటమి అంచనాలకు మించి దూసుకెళ్లింది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 స్థానాలను దాటి 190 స్థానాల్లో ముందంజలో ఉంది. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 48 స్థానాలకే పరిమితమైంది.ఈ నేపథ్యంలో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు ఎక్కుపెట్టారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ..?' అంటూ ప్రశ్నిస్తున్నారు. 'ఓట్ చోరీ అంటూ తిరిగిన రాహుల్.. ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'రాహుల్ ఎక్కడికి వెళ్లారు.. తేజస్వీని పూర్తిగా ముంచేసి సెలవుపై వెళ్లినట్లున్నారు. బీహార్ సీఎం మళ్లీ నితీశే' అంటూ రాహుల్‌ని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులు వైరల్ అవుతున్నాయి.



తాజా ఫలితాల ప్రకారం బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 47 స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# దోహాలో వైభవ్ సూర్యవంశీ ఊచకోత




టీమ్ ఇండియా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ టోర్నమెంట్‌లో వైభవ్ అద్భుత ప్రదర్శన చేశాడు. లీగ్ మ్యాచ్‌లో భాగంగా జరిగిన పోరులో సంచలన శతకం నమోదు చేసి, భారత క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో అఫ్ఘానిస్థాన్ 'ఏ' జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఈ సెంచరీ టీ20 క్రికెట్‌లో భారతీయ ఆటగాడు సాధించిన సంయుక్త రెండో వేగవంతమైన శతకంగా నమోదైంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టోర్నమెంట్‌లో, భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీల జాబితాలో వైభవ్ స్థానం సంపాదించాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మ్యాచ్‌లో యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఎ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు బాదాడు. కేవలం 17 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఆ తర్వాత 15 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మరో ఓపెనర్ ప్రియాంష్ ఆర్య 6 బంతుల్లో 10 పరుగులు చేసి అవుట్ కావడంతో ఇండియా ఎ జట్టు తొలి వికెట్ త్వరగానే పడిపోయింది. ఇంతలో, వైభవ్ తన పోరాటం ఏమాత్రం ఆపలేదు. మరో ఎండ్‌లో నమన్ ధీర్ కూడా అతనికి మద్దతు ఇచ్చాడు. అతను కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు.ప్రియాంష్ ఆర్య రూపంలో ఇండియా ఎ జట్టు తొలి వికెట్‌ను కేవలం 16 పరుగుల వద్ద కోల్పోయింది. ఈలోగా, వైభవ్ సూర్యవంశీ 300 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తున్నాడు. కేవలం 10 ఓవర్లలోనే భారత్ 150 పరుగుల మార్కును దాటింది. వైభవ్ సెంచరీ చేరుకునే సమయానికి, అతను కేవలం 7 డాట్ బాల్స్ మాత్రమే ఎదుర్కొన్నాడు. లేకపోతే, అతను ప్రతి బంతిని ఫోర్ లేదా సిక్స్ కొట్టేవాడని అనిపించింది. చాలా వరకు, అతను ఈ మిషన్‌లో విజయం సాధించాడు. అవతలి చివరలో నిలబడి ఉన్న నమన్ ధీర్ దానిని పూర్తిగా ఆస్వాదిస్తున్నాడు.వైభవ్ కేవలం 42 బంతుల్లోనే 144 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 11 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లో ఎక్కువ సిక్సర్లు, తక్కువ ఫోర్లు బాదడం చూడటం చాలా అరుదు. అతని స్ట్రైక్ రేట్ 342.86గా ఉంది. నమన్ ధీర్ 23 బంతుల్లో 34 పరుగులు చేశాడు.

### సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ నుంచి

# బుమ్రా ఔట్..

కోల్‌కతాలో మొదలైన తొలి టెస్ట్‌లో తొలిరోజు ముగియకుండానే సౌతాఫ్రికా జట్టు 159 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లతో చెలరేగడంతో సౌతాఫ్రికా జట్టు ఏ దరశలోను కోలుకోలేదు. అయితే, టెస్ట్ సిరీస్ తర్వాత వన్డే సిరీస్ మొదలుకానుంది. ఈ సిరీస్ నుంచి బుమ్రా తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సిరీస్‌లో పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడే అవకాశం లేదని తెలుస్తోంది. అతని వర్క్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ వన్డే సిరీస్ నుంచి అతనికి విశ్రాంతి ఇవ్వాలని జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు యోచిస్తున్నట్లు సమాచారం. టీమిండియా స్టార్ పేసర్ అయిన బుమ్రా గత కొంతకాలంగా గాయాల నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చారు. ప్రస్తుతం భారత్ ముందు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో భాగమైన ముఖ్యమైన టెస్ట్ సిరీస్‌లు, ఆ తరువాత ప్రధాన టోర్నమెంట్‌లు ఉండడంతో, అతని ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నిరంతరంగా క్రికెట్ ఆడడం వల్ల గాయాలు తిరగబెట్టే ప్రమాదం ఉన్నందున, సుదీర్ఘ ఫార్మాట్‌పై దృష్టి సారించేందుకు బుమ్రాకు వన్డే సిరీస్ నుంచి విరామం ఇవ్వాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది.ముందుగా టెస్ట్ సిరీస్‌లో ఆడి, ఆ వెంటనే వన్డే సిరీస్‌లో పాల్గొనడం వల్ల వచ్చే భారాన్ని తగ్గించేందుకే బుమ్రాకు వన్డేల నుంచి విశ్రాంతి ఇచ్చే నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బుమ్రాకు విశ్రాంతినిస్తే, టీమిండియాలో ఉన్న మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ లేదా ఆకాశ్ దీప్ వంటి యువ పేసర్లకు దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్టుపై తమ సత్తా నిరూపించుకోవడానికి ఇది గొప్ప అవకాశంగా మారుతుంది. ఇది జట్టు 'బెంచ్ స్ట్రెంత్' ను పరీక్షించడానికి కూడా ఉపయోగపడుతుంది. సెలెక్టర్లు త్వరలో అధికారికంగా జట్టును ప్రకటించనున్నారు. ఆ ప్రకటనలో బుమ్రా విశ్రాంతిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.







### కులదీప్ యాదవ్ ఖాతాలో

# అరుదైన రికార్డు

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్, చైనామన్ స్పిన్నర్ కులదీప్ యాదవ్‌కు ఎంతో ప్రత్యేకంగా మారింది. ఇది కులదీప్‌కు ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ కావడం ఒక విశేషమైతే, సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా వికెట్ తీయడం ద్వారా అతను ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ వికెట్‌తో కులదీప్ యాదవ్, భారత గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌లో 150 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా కులదీప్ అందుకున్న ఘనత, ఇతర భారత దిగ్గజాల రికార్డుల వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరుగుతున్న భారత్ %జం% సౌతాఫ్రికా తొలి టెస్ట్ మ్యాచ్ కులదీప్ యాదవ్ కెరీర్‌లోనే ప్రత్యేకమైనదిగా నిలిచింది. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఆడిన 15 టెస్ట్ మ్యాచ్‌లలో, కులదీప్ యాదవ్ ఈడెన్ గార్డెన్స్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఇది అతనికి ఈ మైదానంలో ఆడుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా (3 పరుగులు) వికెట్ తీయడం ద్వారా కులదీప్ ఒక అరుదైన రికార్డును సాధించాడు.టెంబా బావుమా వికెట్‌తో, కులదీప్ యాదవ్ భారత గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌లో 150 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన 9వ భారత బౌలర్‌గా కులదీప్ యాదవ్ నిలిచాడు. ఈ మైలురాయిని చేరుకోవడానికి అతనికి కేవలం 87 ఇన్నింగ్స్‌లు మాత్రమే అవసరమయ్యాయి. కులదీప్ వేసిన బంతిని అర్థం చేసుకోలేకపోయిన టెంబా బావుమా, లెగ్ స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ధ్రువ్ జురెల్‌కు సునాయాసమైన క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. కులదీప్ యాదవ్ తన కెరీర్‌లో వేగంగా ఈ వికెట్లను సాధిస్తున్న తీరును చూస్తే, భవిష్యత్తులో ఈ జాబితాలో అతను మరింత పైకి ఎదిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.




# షమీకి మళ్లీ దక్కని చోటు

టీమిండియా ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని ఏళ్ల తరబడి తన భుజాలపై మోసిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం జట్టులో లేకపోవడంపై పెద్ద చర్చ జరుగుతోంది. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున అద్భుతంగా రాణించినప్పటికీ.. షమీకి భారత టెస్ట్ జట్టులో చోటు దక్కలేదు. ఈ అంశంపై దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు ముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందించాడు. మహ్మద్ షమీ సామర్థ్యాన్ని జట్టు యాజమాన్యం గౌరవిస్తున్నప్పటికీ.. యువ పేసర్ల ఇటీవల ప్రదర్శనను విస్మరించలేమని గిల్ స్పష్టం చేశాడు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 14 నుంచి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభం కానుంది. డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి ఈ సిరీస్ అత్యంత కీలకం. కోల్‌కతా టెస్ట్‌కు ముందు జరిగిన మీడియా సమావేశంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరడానికి ఈ టెస్ట్ మ్యాచ్‌లు చాలా కీలకం. దక్షిణాఫ్రికా చాలా బలమైన ఛాంపియన్ జట్టు. ఆస్ట్రేలియాపై ఆడిన తర్వాత వెంటనే రెడ్ బాల్ క్రికెట్‌కు మారడం శారీరకంగా, మానసికంగా కష్టమే అయినా, ప్రొఫెషనల్‌గా దాన్ని ఎదుర్కోవాలి," అని అన్నాడు.అనుభవజ్ఞుడైన మహ్మద్ షమీ లేకపోవడంపై ప్రశ్నించగా.. గిల్ చాలా వ్యూహాత్మకంగా సమాధానం ఇచ్చాడు. "షమీ భాయ్ లాంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. కానీ మేము ప్రస్తుతం జట్టులో ఉన్న ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, బుమ్రా, సిరాజ్ వంటి ఆటగాళ్ల ఇటీవల అద్భుత ప్రదర్శనను విస్మరించలేము." అని అన్నాడు. ఈ కామెంట్స్‌తో జట్టు యాజమాన్యం షమీ స్థానంలో యువ పేసర్లు ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణపై పూర్తి విశ్వాసం ఉంచిందని స్పష్టమవుతోంది. షమీ ఎంపిక గురించి తుది నిర్ణయం సెలెక్టర్లదే అని చెబుతూనే, గిల్ తన నలుగురు పేసర్ల బృందంపై పూర్తి నమ్మకాన్ని ప్రదర్శించాడు.కెప్టెన్‌గా కోల్‌కతాలో అడుగు పెట్టడంపై శుభ్‌మన్ గిల్ తన భావోద్వేగాలను పంచుకున్నాడు."కోల్‌కతా నగరం నాకు చాలా ప్రత్యేకమైనది, నా ఐపీఎల్ కెరీర్ ఇక్కడే మొదలైంది. ఈ నగరం పంజాబ్ లాగే అనిపిస్తుంది. గతంలో పింక్ బాల్ టెస్ట్‌కు జట్టులో ఉన్నా ఆడలేదు. ఇప్పుడు కెప్టెన్‌గా ఇక్కడ ఆడటం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని గిల్ చెప్పాడు.కెప్టెన్సీ సమయంలో తన బలంపై నమ్మకం ఉంచుతానని, జట్టు కూర్పు విషయంలో అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకుంటానని తెలిపాడు. పిచ్ అంచనా: ఈడెన్ గార్డెన్స్ వికెట్ సాధారణ భారత పిచ్‌లా ఉందని, సాయంత్రం వేళ వెలుతురు తగ్గే సమయాల్లో ఫాస్ట్ బౌలర్లకు సహాయం లభించినప్పటికీ, భారత పరిస్థితుల్లో స్పిన్నర్లే ఆట ఫలితాన్ని నిర్ణయిస్తారు అని గిల్ అంచనా వేశాడు. గిల్ జట్టులోని నాణ్యమైన ఆల్‌రౌండర్ల బలం గురించి నమ్మకంగా మాట్లాడాడు.

# మొదటి రోజు టీమిండియాదే..

**తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన భారత్**

**సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 ఆలౌట్**

**సఫారీల పతనాన్ని శాసించిన జస్ప్రీత్ బుమ్రా**

**మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్**

**వికెట్ నష్టానికి 37 పరుగులు చేసిన భారత్**




రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్ టీమిండియా పట్టుబిగించే దిశగా సాగుతోంది. కోల్‌కతా వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్ట్‌లో భారత్ సమష్టిగా రాణించింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) విఫలమైనా.. కేఎల్ రాహుల్59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు. భారత్ ఇంకా 122 పరుగుల వెనుకంజలో ఉంది.అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్(48 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 31), వియాన్ మల్డర్(51 బంతుల్లో 3 ఫోర్లతో 24), ర్యాన్ రికెల్టన్(22 బంతుల్లో 4 ఫోర్లతో 23), టోనీ డీ జోర్జి(55 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(5/27) ఐదు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించాడు. మహమ్మద్ సిరాజ్(2/47), కుల్దీప్ యాదవ్(2/36) రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు.టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్(31), ర్యాన్ రికెల్టర్(23) శుభారంభం అందించారు. వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన ఈ జోడీ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. క్రీజులో సెట్ అయిన




ఈ జోడీని జస్ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తన మరుసటి ఓవర్‌లో మార్క్‌రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా.. టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో భారత బౌలర్లు చెలరేగారు. వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెర్రెన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనే మూడు బంతుల వ్యవధిలోనే సిమన్ హర్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు.వ అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) తీవ్రంగా నిరాశపర్చాడు. మూడు ఫోర్లతో జోరు కనబర్చిన అతన్ని మార్కో జాన్సెన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సుందర్‌తో కలిసి కేఎల్ రాహుల్ మరో వికెట్

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# అవతార్-3 వచ్చేస్తోంది.. రికార్డు స్థాయిలో రన్ టైమ్!



హాలీవుడ్ సంచలన దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టిస్తున్న దృశ్య కావ్యం 'అవతార్' సిరీస్‌కు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఫ్రాంచైజీలో మూడో భాగంగా రానున్న 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ఏకంగా 3 గంటల 15 నిమిషాల (195 నిమిషాలు) నిడివితో రానుండటం విశేషం. దీంతో 'అవతార్' సిరీస్‌లోనే ఇది అత్యంత అధిక నిడివి గల చిత్రంగా రికార్డు సృష్టించనుంది.
గతంలో వచ్చిన 'అవతార్' (2009) మొదటి భాగం 2 గంటల 58 నిమిషాలు ఉండగా, రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 3 గంటల 12 నిమిషాల నిడివితో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడో భాగం అంతకుమించిన నిడివితో రాబోతోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 డిసెంబర్ 19న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండోరా గ్రహం నేపథ్యంలో సాగే ఈ కథలో ఈసారి ఓ కొత్త విలన్‌ను పరిచయం చేయబోతున్నారు. 'వరాంగ్' అనే ఈ పాత్రలో నటి ఊనా చాప్లిన్ కనిపించనుంది. పండోరా జీవధార అయిన ఐవా ను వ్యతిరేకించే తొలి నావి పాత్ర ఇదే కావడం కథలో కీలక మలుపు కానుంది.ఈ సినిమా గురించి దర్శకుడు జేమ్స్ కామెరూన్ మాట్లాడుతూ.. "గత భాగాలతో పోలిస్తే ఇది మరింత ఉత్కంఠభరితంగా, భావోద్వేగభరితంగా, భారీ స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్డానా, సిగోర్నీ వీవర్, కేట్ విన్‌స్లెట్ వంటి పాత తారాగణంతో పాటు కొత్తగా ఊనా చాప్లిన్ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు.

# సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2 ?




టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.

# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29' మూవీ ఈవెంట్ పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి





మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్‌-ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇంబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్ట్స్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# షారూఖ్ ఖాన్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు?



'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్.ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం.
ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

# ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.

# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్




విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం.

# శ్రీవారిని దర్శించుకున్న అంజలి



కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల